TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :150 prajadivvs57@gmail. com శనివారం 18 ఏప్రిల్ 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-

## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు
# మద్దతు ఇవ్వండి

● మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం ● మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం ● ఎంపిలంలకు ప్రధాని మోడీ పిలుపు



పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. మిగతా2లో...

## 2023లోనే ఆమోదించిన బిల్లును
# అమలు చేయండి

- లేదా కొత్తగా మహిళా బిల్లును తీసుకుని రండి
- ప్రస్తుత బిల్లు మహిళా సాధికరత కోసం పెట్టింది కాదు
- ఆ ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం
- బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల క్రూర చర్య
- చర్చలో మోడీ ఓ మెజీషియన్ అంటూ రాహుల్ తీవ్రంగా విమర్శలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ స్పీకర్ బిర్లా..కేంద్రమంత్రులు



ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట మిగతా2లో...

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా...

- ఉత్తరాది, దక్షిణది పేరుతో విషం చిమ్ముతున్నారు
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



2లో

## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

- విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేపీసీ చైర్మన్ సతీష్ రెడ్డి
- సిఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం



ట్రాన్స్కో సీఎం డి తో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు ప్రకటించారు. మిగతా2లో...

## ప్రపంచానికి ఇరాన్
# శుభవార్త

● హోర్మూజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన

● ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు



ప్రపంచా నికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటిం చింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. మిగతా2లో...

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

- లోయలో పడ్డ వ్యాన్: పదిమంది దుర్మరణం



2లో

## తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

కిషన్ రెడ్డిని కోరిన మంత్రి పొన్నం

లోక్‌సభలో మాట్లాడిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోలేం

మంత్రి పొన్నం లేఖపై డిజిప శివధర్ రెడ్డి స్పష్టీకరణ



2లో

## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

● కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం ● మరోమారు మండిపడ్డ హరీష్ రావు



సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించు కున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాదంలో 54 మంది అమాయక కార్మికు లు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుం బాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ..

మిగతా2లో...



2లో

## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం
- అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు
- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

## 30లక్షలకు పైగా ధాన్యం
# సేకరణ చేపట్టండి

కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి



2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరిం చాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరిం చారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగా ణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి మిగతా2లో...

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827



# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి‘ అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం‘ అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

---

# 2023లోనే మోదించిన బిల్లును అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానించడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్త్రాత్తుగా పట్టుబద్దారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

---

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు.ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల కాలంలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు పైనే ట్రేడవుతూ వచ్చింది. క్రూడాయిల్ తగ్గుముఖం పట్టడం వల్ల దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు మేలు చేకూరుతుంది.

---

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

: మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మొడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ పక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోదీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

---

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

(మొదటి పేజీ తరువాయి)

మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు.

యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు. ఆనాడు మృతదేహాల సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులతో సంబంధం లేకుండా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

: తమిళనాడులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యాన్ లోయలో పడ్డ ఘటనలో 10 మంది చనిపోగా.. మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కోయంబత్తూరు జిల్లాలోని వాల్పరై ఘాట్ రోడ్డులో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కొండ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఓ వ్యాన్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి లోయలో పడిపోయింది. పైనుంచి కిందపడ్డంతో వ్యాన్ నుజ్జునుజ్జయింది. వ్యానులో ఉన్న పది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. పోలీసులు 10 మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కర్ణాటకలోని యాదగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై వేగంగా దూసుకు వెళుతున్న కారు టైర్ పేలింది. ఒక్కసారిగా అదుపుతప్పిన కారు.. వేగంగా వెళ్లి బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ మంటలు వేగంగా కారుకు వ్యాపించాయి. కారు, బస్సు మంటల్లో దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరు మంది కాలి బూడిదయ్యారు. బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్పగాయాలు అయ్యాయి.

# 30లక్షలకు పైగా ధాన్యం సేకరణ చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ.1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలను తొలగించేలా చేయండి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవమానించే విధంగా భాజపా ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో మాట్లాడారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు లోక్‌సభ స్పీకర్‌ను ఒప్పించాలని ఆయన కోరారు. ఎంపీ విషయంలో చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి మంత్రి లేఖ రాశారు. ఈ లేఖపై డీజీపీ స్పందించారు. చట్టసభల్లో మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు ఉండదని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తేజస్వి మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనంగా ఉన్నారని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం సరికాదన్నారు. ఎంపీపై చర్యలు తీసుకోవాలని డీజీపీ శివధర్‌రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో డీలిమిటేషన్‌పై చర్చలో ఎంపీ తేజస్వి సూర్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజనను ప్రస్తావిస్తూ.. బ్రిటీష్ వాళ్లు చేసిన భారత్- పాకిస్తాన్ విభజనకంటే దారుణంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరే చేశారంటూ ఎంపీ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా...

: దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ పక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి, సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు. చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. ఆర్టిజన్ల సమస్యలపై మానవీయ కోణంలో ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. విద్యుత్ సంఘాల నేతలు ఎప్పుడు వచ్చినా ప్రభుత్వం చర్చలు చేస్తుంది, వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతుందని జేఏసీ నాయకులకు డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఆర్థిక భారం లేకుండా మానవీయ కోణంలో పరిష్కరించగలిగే సమస్యలపై ఆర్టిజన్ల జేఏసీతో ట్రాన్స్కో సిఎండి చర్చలు జరుపుతారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా తెలిపారు. చర్చల్లో ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆర్టిజన్ల కో చైర్మన్లు చంద్రారెడ్డి, శ్రీధర్ గౌడ్, చందర్ సింగ్ ఠాకూర్, వైస్ చైర్మన్ సంతోష్, కోశాధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలు పార్లమెంట్ ముందు ఎంపిల నిరసన

పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు పట్టుకుని బైఠాయిచారు. తెలంగాణ ఏర్పాటును భారత్ - పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ భాజపా ఎంపీ తేజస్వీ సూర్య లోక్‌సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమాన్ని అవమానించవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా కూడా ఎంపీలు నినాదాలు చేశారు. ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, వేం నరేందర రెడ్డి, కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌కు ఆది శ్రీనివాస్‌ను విమర్శించే స్థాయి లేదు: మున్సిపల్ చైర్మెన్ పుల్కాం రాజు ఫైర్





**దొరల మోచేతి నీళ్లు తాగే వ్యక్తులకు అభివృద్ధి ఏం తెలుసు?**

**పల్లెటూరులో పల్లె వెలుగు బస్సులా ప్రతిరోజూ జనం మధ్య నాయకుడు ఆది**

**అమావాస్యకు, పౌర్ణమికి వచ్చే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు: సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం**

**ఆది శ్రీనివాస్‌ను విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకో..**

**బాల్క సుమన్‌కు కాంగ్రెస్ నాయకుల కౌంటర్**

**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17**అలీబాబా 40 దొంగల్లా గత బీఆర్ఎస్ పాలన.. వేములవాడ ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను సహించంబీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై చేసిన వ్యాఖ్యలను వేములవాడ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బాల్క సుమన్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దొరల మోచేతి నీళ్లు తాగే బాల్క సుమన్‌కు ఆది నివాస్‌ను విమర్శించే స్థాయి లేదని వారు స్పష్టం చేశారు. అమావాస్యకు పౌర్ణమికి ఒకసారి వేములవాడకు వచ్చే నేతలకు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఎలా కనిపిస్తుందని, ఒక్కసారి ప్రజల్లోకి వెళ్లి అడిగితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పల్లెటూరులో పల్లె వెలుగు బస్సులా ప్రతిరోజూ జనం మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకునే నాయకుడిని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వేములవాడ రాజన్న ఆశీస్సులతో ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండున్నర ఏళ్లలోనే పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇది బీఆర్ఎస్ నేతలు గమనించాలని సూచించారు. బాల్క సుమన్ అవే మాటలను ప్రజల్లోకి వచ్చి మాట్లాడితే తరిమికొట్టడం ఖాయమని విమర్శించారు. గత కెసిఆర్ పాలన అలీబాబా 40 దొంగల తీరుగా సాగిందని వారు ఎద్దేవా చేశారు.ఈ సమావేశంలో పట్టణ వైస్ చెర్మన్ నరాల శేఖర్, పట్టణ కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, తోటరాజు, అన్నారపు శ్రీనివాస్, కొండ రాజశేఖర్, సిరిగిరి సంగీత శ్రీకాంత్, నాయకులు కట్కూరి శ్రీనివాస్, ఫిర్ మహమ్మద్, కొత్త అనిల్, కరుణాకర్ తదితర పట్టణ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా ఐటీఎఫ్ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17** వేములవాడ పట్టణంలోని ఐబీపీ గ్రౌండ్‌లో ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను 18వ వార్డు కౌన్సిలర్ కొండ శేఖర్, ఐటీఎఫ్ ఫౌండర్ మెంబర్లు దర్శకులు బుర్ర నటరాజ్ గౌడ్, ప్రముఖ నటుడు మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ) కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మారం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఐటీఎఫ్ వార్షికోత్సవం సందర్భంగా మహిళలకు ప్రాధాన్యతనిస్తూ బోనాల కార్యక్రమాలు నిర్వహించేవారమని, ఈ ఏడాది పురుష కళాకారులలో ఉత్సాహాన్ని నింపేందుకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుర్ర నటరాజ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఆరు టీములుగా విభజించి ఈ నెల 17, 18, 19 తేదీల్లో పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. క్రీడాకారులకు ఉచితంగా వసతి కల్పించామని, ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతలకు ప్రైజ్ మనీతో పాటు కప్పులు అందజేస్తామని పేర్కొన్నారు.కౌన్సిలర్ కొండ శేఖర్ మాట్లాడుతూ కళాకారులందరూ ఐక్యతతో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని, తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రఫీ, పి.ఎల్ రెడ్డి, రంగు అనిల్, ఎరుపుల దేవయ్య, ఆర్గనైజర్లు శీలం విజయ్ యాదవ్, కత్తెరపాక శ్రీనివాస్, గంగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 250 మంది కళాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.

## తిప్పాపూర్ ఎంపీపీఎస్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే.. విద్యార్థులకు మెడల్స్ ప్రధానం



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17** వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అమరేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కాన్వకేషన్ నిర్వహించి మెడల్స్ ప్రదానం చేశారు. విద్యార్థులలో చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తమ పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా హెచ్ఎం తెలిపారు. గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని ఆమె కోరారు. ఈ వేడుకలో భాగంగా గురుకుల సీటు సాధించిన విద్యార్థిని అనుపురం నిత్యను 7, 8 వార్డుల కౌన్సిలర్లు ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. అలాగే పాఠశాల అభివృద్ధిలో చురుగ్గా పాల్గొంటున్న కౌన్సిలర్లు మైలారం శ్రీనివాస్, ఏళ్ల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు శామీర్ అలీలను ఏఎంసీ చైర్మన్ గుండేటి స్వప్న మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం నర్సింగరావు, ఉపాధ్యాయులు సంఘం శ్రీనివాస్ రెడ్డి, పద్మ, వనిత, లతిక, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జై భీమ్ శోభాయాత్ర విజయవంతానికి కృషి చేసిన పుల్కం రాజుకు ఘన సన్మానం

**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేములవాడలో నిర్వహించిన జై భీమ్ శోభాయాత్ర విజయవంతం కావడానికి విశేషంగా సహకరించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించి గౌరవించారు. శోభాయాత్ర నిర్వహణలో మున్సిపల్ చైర్మన్ అందించిన సహకారం మరువలేనిదని, వేములవాడ డివిజన్ కేంద్రంలో కార్యక్రమం అత్యంత వైభవంగా జరగడానికి ఆయన అన్ని విధాలా అండగా నిలిచారని ఉత్సవ కమిటీ నాయకులు కొనియాడారు. ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నీరేటి శ్రీనివాస్, జింక శ్రీధర్, మూలే కిషోర్, పెంట స్వరుణ్, అక్కి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఐజీపీ రమేష్ నాయుడు





**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర రైల్వే మరియు రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఐజీపీకి ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్, ఎస్సైలు పాల్గొన్నారు. అలాగే ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు ఎన్. రాజేందర్ మరియు ఇతర ఆలయ ఉద్యోగులు హాజరయ్యారు.

## పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17** టీజీఈజేఏసీ రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వేములవాడ రూరల్ మండలంలోని బాలరాజ్ పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు తమ డిమాండ్ల సాధనకై ఈ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2వ తేదీలోపు పీఆర్సీ (ౠ=జ) అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఈహెచ్ఎస్ (జుఝూ) హెల్త్ కార్డులను తక్షణమే అమలు పరచాలని, సీపీఎస్ (ఛ్పూ) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ౠఛ్పూ) పునరుద్ధరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు మరియు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పులి రామ్ గోపాల్ గౌడ్, రాజేశం, మధుకర్, అనిత, లతిక తదితరులు పాల్గొన్నారు. డిమాండ్లు నెరవేరే వరకు టీజీఈ జేఏసీ పిలుపు మేరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## గూడెం అన్నపూర్ణ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**ముస్తాబాద్/ ఏప్రిల్ 17 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో శుక్రవారం జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మరాజం అన్నపూర్ణమ్మ ఫౌండేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను పరిశీలించారు.సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు.సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహిస్తున్న ఈ సేవలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత విస్తృతంగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ వారి సేవా భావాన్ని కొనియాడుతూ ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించగా, ఫౌండేషన్ సేవలకు మరింత ప్రోత్సాహం లభించనుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాటి పెల్లి శంకర్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజము ను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఫౌండేషన్ అధ్యక్షురాలు కూర సావిత్రి, ఉపాధ్యక్షులు పి.స్వరూప, సెక్రటరీ బి.పద్మ మరియు సభ్యులు పి.రమ్య, బి.విజయలక్ష్మి, ఉప సర్పంచ్ నవీన్ నాయకులు శ్రీనివాస్ రావు మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా గ్రామస్తులు పాల్గొన్నారు

# తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన జిపిఓ ల సంఘం



**ముస్తాబాద్/ ఏప్రిల్ 17 ప్రజా దివాస్** తెలంగాణ రాష్ట్ర గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో గ్రామ పాలన ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన గ్రామ జిపిఓ లు మండల కమిటీ సభ్యులు ప్రధాన డిమాండ్స్ 1. జూన్ రెండో తేదీ వరకు పిఆర్సి అమలు చేయాలి 2. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలి 3. ప్రకటించిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమౌల్లోనికి తెస్తూ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు జారీ చేయాలి 4. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానం పునరుద్దించాలి 5. 2004 సెప్టెంబర్ ఒకటో తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు అమలు చేయాలి 6. పెండింగ్ బిల్లులతోపాటు పెండింగ్ డిఎ లను వెంటనే విడుదల చేయాలి 7. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి 8. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి 9. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి 10. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించాలి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ అదృష్టకి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల జిపిఓల సంగం నాయకులు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## హిందూ సమ్మేళనం ను విజయవంతం చేద్దాం...



**వీర్నపల్లి ఏప్రిల్ 16 ప్రజా దివాస్** వీర్నపల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం కరపత్రం ను హిందు సమ్మేళన నిర్వహణ కమిటీ అధ్యక్షుడు దేవయ్య అధ్వర్యంలో సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఉప సర్పంచ్ నరేష్,ఏ ఎం సి వైస్ చైర్మన్ లక్ష్మన్ , కమిటి సభ్యుల కలిసి కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ నెల 23 న' హిందు సమ్మేళనం ' కు అన్ని గ్రామాల హిందూ బంధువులు సాయంత్రం 5 గంటలకు కళ్యాణ సీతారామాంజనేయ ఆలయం వీర్నపల్లి కి తరలివచ్చి విజయ వంతం చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్,ఆలయ కమిటీ చైర్మన్ దేవ రాజు,వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -17 ప్రజా దివాస్**

ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కులగణన చేపట్టాకే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి: బీసీ నేత పాలాస నరేందర్ డిమాండ్

**- బీసీ మహిళలకు 16.5 శాతం సబ్ కోటా ఇవ్వాలి: నల్ల చొక్కా ధరించి పాలాస నరేందర్ నిరసన**

**- కుల గణాంకాలు లేకుండా బిల్లులు ఆమోదిస్తే బీసీలకు అన్యాయం: బీసీ సాధికారిత సంఘం ఆందోళన**

**- మహిళా రిజర్వేషన్లపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి: ప్రధాని మోదీకి పాలాస నరేందర్ విజ్ఞప్తి**



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 17** దేశంలో సమగ్రంగా కులగణన చేపట్టకుండా, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం మొండిగా ముందుకు సాగడాన్ని నిరసిస్తూ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ నల్ల చొక్కా ధరించి తన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులను తాము స్వాగతిస్తున్నామని, అయితే కులగణన చేపట్టి బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించిన తర్వాతే వీటిని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.జనగణనలో కుల గణాంకాలు లేకుండా రిజర్వేషన్లు అమలు చేస్తే కేవలం కొన్ని వర్గాల మహిళలకే ప్రయోజనం కలుగుతుందని, దీనివల్ల దేశంలోని సుమారు 40 కోట్ల మంది బీసీ మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2027 జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోకుండా, పాత గణాంకాల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టడం బీసీల ఆశలను అడియాశలు చేయడమేనని మండిపడ్డారు. బీసీ మహిళల సబ్ కోటా సాధన కోసం జాతీయ స్థాయిలో తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు.చట్టసభల్లో మహిళలకు కల్పించే 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సగభాగం అంటే 16.5 శాతం సబ్ కోటా కల్పించాలని, లేనిపక్షంలో ఈ బిల్లును బీసీ సాధికారిత సంఘం అంగీకరించబోదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ అనేది మహిళల హక్కని, ప్రభుత్వం ఏదో ఉదారంగా ఇస్తున్నట్లు భావించకూడదని హితవు పలికారు. బడ్జెట్‌లో నిధులు, సబ్ ప్లాన్, రక్షణ చట్టాలు లేక అనాదిగా బీసీలు అన్యాయానికి గురవుతున్నారని, ఇప్పటికైనా పారదర్శకమైన కులగణనతో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని పొలాస నరేందర్ కోరారు.



# గర్జనపల్లి సర్పంచ్ రాకేష్ గౌడ్ ఓదార్యం

**- డప్పు ప్రపంచానికి తొలి విలేకరి**

**- డప్పు కళాబృందానికి ఏకరూప దుస్తుల వితరణ**

**వీర్నపల్లి ఏప్రిల్ 17 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం పరిధిలోని డప్పు కళాబృందానికి గ్రామ సర్పంచ్ బుచ్చగారి రాకేష్ గౌడ్ దాదాపు 20 మంది డప్పు కళాకారులకు రెండు జతల ఏకరూప డ్రెస్సులను వితరణ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ గౌడ్ మాట్లాడుతూ డప్పు ప్రపంచానికి తొలి విలేకరి అని, ఎన్నో ఏళ్లుగా డప్పునే నమ్ముకొని తమ వృత్తిగా భావించి ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి తమ వంతు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి శుభ,అశుభ కార్యక్రమాలు అన్నింటిలో కూడా డప్పు పాత్ర కీలకం అని అన్నారు. భవిష్యత్తులో కూడా డప్పు కళాకారులకు పెన్షన్ అందించడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డ్రెస్సులు ఇచ్చిన సర్పంచ్ గారికి



డప్పు కళాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, మాజీ సర్పంచ్ కరుణ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, న్యాత వినోద్, దండు మల్లేశం, డప్పు కళాకారులు గజ్జెల గోవర్ధన్, గజ్జెల రెడ్డి, కొయ్యేటి కనకయ్య, జ్యోతి బా పూలే , శంకర్, రాజు, రవీందర్, ఉపేందర్, నరేందర్, సురేందర్, గణేష్, శేఖర్, నర్సయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి**

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు**



**వీర్నపల్లి ఏప్రిల్ 16 ప్రజా దివాస్**రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లుజూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) టి ఎస్ టి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్, టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, డిటిఎఫ్ మండల అధ్యక్షులు తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలోహిందూ విరాట్ సమ్మేళనం

**ముస్తాబాద్/ ఏప్రిల్ 17 ప్రజా దివాస్** హిందూ విరాట్ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ సిద్ధమణికంఠ శివాచార్య పాల్గొని మాట్లాడుతూ హిందూ ధర్మం అంటే మతం కాదని జీవన విధానం అన్నారు అలాగే భారత దేశం ప్రపంచనికి ఆదర్శం ప్రతి ఒక్కరు హిందూ సంస్కృతి సంప్రదా యలు కాపాడుకోవాలని అన్నారు గూడెం ఉప మండలం నుండి భారీగా హిందువులు పాల్గొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని మహేశ్వర ఫంక్షన్ హాలులో విరాట్ హిందు సమ్మేళనాన్ని హిందూ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు.. ఈ సందర్భంగా ఆరు గ్రామాల నుండి హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిధి శ్రీ సిద్ధమణిక ంఠ శివాచార్య హిందూ సమ్మేళనం అధ్యక్షులు చిట్నేని వెంకటేశ్వర రావు, ప్రధాన వక్త సామల కిరణ్, ఆరు గ్రామాల సర్పంచ్ లు ,హిందూ బంధువులు పాల్గొన్నారు.

